బాధితురాలికి మాజీ మంత్రి పరామర్శ

- రూ.15వేల ఆర్థిక సాయం అందజేత

పెద్దమందడి, మార్చి 10 : మండలంలోని అల్వాల గ్రామానికి చెందిన నక్క అంజనమ్మ పూరి గుడిసె శనివారం ప్రమాదవశాత్తు విద్యుత్ విద్యుదా ఘాతంతో దగ్ధమైంది. విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ సువర్ణ జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెంకటరెడ్డిలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం రాత్రి మాజీ మంత్రి అల్వాల గ్రామానికి చేరుకొని బాధితురాలు అంజనమ్మ, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చి రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట నాయకులు రాజమహేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, బాలకృష్ణ, రాములుయాదవ్, శ్రీను యాదవ్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అధునాతన కంప్యూటర్లు అవసరం

- ఎస్పీ రావుల గిరిధర్

కంప్యూటర్లు అందజేస్తున్న ఎస్పీ

వనపర్తి టౌన్, మార్చి 10 : మారుతున్న కాలానుగుణంగా పోలీసు వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి అధునాతన కంప్యూటర్లు అవసరమని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కంప్యూటర్లు, ప్రింటర్లు వివిధ అధునాతన ఎలక్ట్రానిక్ పరికరాలను జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పోలీసు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడే పోలీసు శాఖలో జిల్లాలోని అన్ని గ్రామాల అన్ని విభాగాల సమాచారం అందుబాటులో ఉండాల్సి ఉంటుందని, దాని కోసం కంప్యూటర్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ ఇన్‌చార్జి అదనపు ఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి సీఐ కృష్ణ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై శివకుమార్, సిబ్బంది సుదర్శన్, భరత్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

పెబ్బేర్, మార్చి 10 : నేరాలను నియంత్రచడంలో, నేరాలకు పల్పడిన వారిని గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకంగా మారిందని, అందుకు ప్రతి గ్రామంలో దాతల సహకరంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జిల్లాలోని శ్రీరంగాపూర్ మండల కేంద్రం తోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన పోలీసు స్టేషన్ నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ సమాజంలో అసంఘిక కార్యాకాలపాలను గుర్తించడంలో, అలాగే నేడు ఏంతో మంది గుర్తుతెలియని వాహనలు ఢీకొట్టి పోవడంతో ప్రమాదాల భారీన పడి మృతి చెందిన కేసుల్లో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్రే ముఖ్యమైందని పేర్కొన్నారు. శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ మండల కేంద్రం తోపాటు వివిధ గ్రామాల ప్రజలకు సీసీ కెమెరాలపై నిర్వహించిన అవగాహనతో ప్రజలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు సహకరించిన దాతలను ఎస్పీ పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కొత్త కోట సీఐ రాంబాబు, నాయకులు రాజేంద్రప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ జగనాథం నాయుడు, వెంకటేశ్వర్‌రెడ్డి, భాను ప్రకాశ్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల్లో గడియారాల ఏర్పాటు

అమరచింత, మార్చి 10 : ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో గోడ గడియారాలను విద్యార్థుల సౌకర్యం కోసమే ఏర్పాటు చేశామని డీఐఈవో ఎర్ర అంజయ్య పేర్కొన్నారు. సోమవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లిష్ పరీక్ష ఉండగా ఆత్మకూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల, వికాస్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో మాస్ కాఫీయింగ్‌కు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. వికాస్ కళాశాల పరీక్షా కేంద్రంలో 155 మంది విద్యార్థులకు గానూ అందరూ హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ శాంతారెడ్డి తెలిపారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 348 మంది విద్యార్థులకు గానూ 15మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ భాగ్యవర్ధన్‌రెడ్డి తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడమే లక్ష్యం

అవగాహన కల్పిస్తున్న ఆర్బీఐ మేనేజర్

అయిజ, మార్చి 10 : దేశంలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడమే లక్ష్యంగా బ్యాంకింగ్ సేవలను విస్తృతం చేస్తున్నట్లు ఆర్బీఐ మేనేజర్ అజయ్ మణికంఠ అన్నారు. సోమవారం పట్టణంలోని గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రూపశ్రీ ఆధ్వర్యంలో డిజిటల్ పేమెంట్స్, మొబైల్ బ్యాంకింగ్ సేవలపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులు ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. ఈక్రమంలో డిజిటల్ పేమెంట్స్ చేస్తున్న వేళ అపరిచితులు లింక్‌లను పంపుతూ ఖాతాదారుల నగదును దోచేస్తున్నారని తెలిపారు. తెలియని లింక్‌లను ఓపెన్ చేయకుండా బ్యాంకుల్లో సంప్రదించాలన్నారు. క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో చెల్లింపులు చేసే ముందు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఆన్‌లైన్ లోన్ యాప్‌లు, లాట్రీ స్కీంల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గద్వాల ఏఎం హెచ్ సీనియర్ మేనేజర్ సీవీ రమేశ్, ఆర్బీఐ కార్యాలయం అసిస్టెంట్ హర్షవర్ధన్, ఫీల్డ్ అధికారులు హంసిని, రాము, అకౌంటెడ్ దినేశ్, క్యాషియర్ రుషికేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

బొలేరో, ట్రాక్టర్ ఢీ

- పది మందికి గాయాలు
- ముగ్గురి పరిస్థితి విషమం

గద్వాల రూరల్, మార్చి10 : బొలేరో, ట్రాక్టర్ ఢీకొని పదిమంది గాయపడిన ఘటన సోమవారం గద్వాల జిల్లా జమ్మిచేడు సమీపంలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం గద్వాల నియోజకవర్గ పరిధిలోని కేటీదొడ్డి మండలం పాతపాలెం గ్రామానికి చెందిన సుమారు 35మంది కూలీలు మేకలు, గొర్రెలు తరలించే బొలేరోలో ఉదయం 8గంటల ప్రాంతంలో గద్వాల మీదుగా ధర్మవరం గ్రామంలో మిరప తోటలో పనిచేయడానికి బయలుదేరారు. జమ్మిచేడు సమీపంలోకి రాగానే ట్రాక్టర్ ఎదురుగా స్పీడ్‌గా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో బొలేరో బోల్తా పడగా సుమారు పది మంది కూలీలకు గాయాలయ్యాయి. వీరిలో పాతపాలెం గ్రామానికి చెందిన కృష్ణ, నర్సన్న, పద్మమ్మ, పావని, శాంతమ్మ తీవ్రంగా గాయపడగా వెంటనే వారిని గద్వాలలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రథమ చికిత్సల అనంతరం కర్నూల్ దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ|| 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్‌సురభి

వనపర్తి టౌన్, మార్చి 10 : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రమణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 51 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ తగులకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డీఎంహెచ్‌వో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్‌పీసీసీహెచ్-హీట్ వేవ్ టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో ఓఆర్‌ఎస్ అందుబాటులో ఉంటుందన్నారు. చిన్న పిల్లలు, శిశువులు, గర్భిణులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రూపొందించిన 'వడదెబ్బ నుంచి రక్షించుకుందాం' అనే గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, స్థానిక సంస్థలు వెంకటేశ్వర్లు, యాదయ్య, ఆర్డీవో సుబ్రమణ్యం, జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ కృషి చేయాలి

వరకట్నం, బాల్యవివాహాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా జిల్లాలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులిద్దరు సమానమేనని లింగ సమానత్వం ప్రతిఒక్కరి ఇంటి నుంచే ప్రారంభం కావాలని విజ్ఞప్తి చేశారు. వరకట్నం, బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎంతోమంది బాలికలు, మహిళలు చదువు, క్రీడలు, వైద్యం సహా అనేక రంగాల్లో రానిస్తున్నారన్నారు. అనంతరం అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, యాదయ్యలు మాట్లాడుతూ సమాజంలో మహిళలను గౌరవించడం ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని చెప్పారు. గతంతో పోలిస్తే మహిళలు ఇప్పుడు అన్ని రంగాల్లో చాలా మెరుగ్గా రానిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు, మెమెంటులు అందజేశారు. అనంతరం గర్భిణులు లింగ నిర్ధారణ పరీక్షలకు వ్యతిరేకంగా ఆర్డీఎస్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించొద్దు

- కలెక్టర్ సంతోష్

గద్వాల : ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

గద్వాల, మార్చి 10 : ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు ఎవరు నిర్లక్ష్యం వహించొద్దంటూ కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 38 ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కారం వైనా వెంటనే ఫిర్యాదుదారులకు ఆ సమస్యలను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

31లోగా దరఖాస్తు చేసుకోవాలి

జిల్లాలో అనాధికార లేఅవుట్ క్రమబద్ధీకరణకు ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకుంటే 25శాతం రాయితీ లభిస్తుందని కలెక్టర్ సంతోష్ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు లేఅవుట్ ఓనర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2020 ఆగస్టు26 నాటికి లేఅవుట్‌లో 10శాతం ప్లాట్లు రిజిష్టర్ అయితే మిగిలిన వాటికి కూడా ఎల్ఆర్‌ఎస్ కింద క్రమబద్ధీకరణ అవకాశం కల్పించబడిందన్నారు. చెల్లింపులు చేసిన వారికి నాలుగు రోజుల్లో అనుమతులు మంజూరు చేయబడతాయని తెలిపారు. 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25శాతం రాయితీ పొందాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, లేఅవుట్ ఓనర్లు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

అయిజ రూరల్, మార్చి 10 : మండలంలోని చిన్న తాండ్రపాడుకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మురళిపై సోమవారం గ్రామస్తులు జిల్లాలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ సంతోశ్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పనులలో భారీగా అవకతవకలకు ఫీల్డ్ అసిస్టెంట్ పాల్పడ్డారని కలెక్టర్‌కు విన్నవించారు. ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు కోరినట్లు గ్రామస్తులు ధనుంజయ గౌడ్, వీరేశ్‌బాబు, చక్రవర్ధన్ రెడ్డి తెలిపారు.

ఆమోదం తెలపాలి

గద్వాలటౌన్, మార్చి 10 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్ట సవరణకు ఆమోదం తెలపాల్సిన అవసరం ఎంతైన ఉందని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు ఫణిమోహన్‌రావు అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదాన్ని తెలుపుతూ, అందువల్ల కలిగే లాభాలను వివరిస్తూ సోమవారం వీహెచ్‌పీ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ పేరిట వేల ఎకరాల భూమిని, స్థలాలను దోపిడీ చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టడం ప్రశంసించదగ్గ విషయమన్నారు. వక్ఫ్ చట్టం సవరణ చేయకుంటే భవిష్యత్‌లో ప్రమాదం తప్పదనే విషయాన్ని ప్రజలందరు గ్రహించాలని కోరారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు భాస్కర్, అనూశ్‌రెడ్డి, మోహన్, నర్సింహులు పాల్గొన్నారు.

పోలీసు ప్రజావాణికి 9 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, మార్చి 10 : జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీసు ప్రజావాణికి 9 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ చెప్పారు. జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం, తక్షణ పరిష్కారానికి సంబంధిత ఎస్సైలకు, సీఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజావాణిలో భూ ఫిర్యాదులు 6, పరస్పర గొడవల ఫిర్యాదులు 2, భార్య భర్తల ఫిర్యాదులు ఒకటి మొత్తం 9 ఫిర్యాదులు అందాయని చెప్పారు.

ఫిర్యాదులపై తక్షణమే చర్యలు

గద్వాల అర్బన్, మార్చి 10 : బాధితులు ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తోట శ్రీనివాస రావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 10 మంది ఫిర్యాదుదారుల తమ వినతులను జిల్లా ఎస్పీకి అందజేసి సమస్యలను విన్నవించారు. అనంతరం బాధితుల వినతులను ఎస్పీ స్వీకరించి సమస్యలపై ఆరా తీసి ఆయా పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులకు బాధితుల సమస్యలను పరిష్కారించాలని ఆదేశించారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి రజిని

ఖిల్లాఘణపురం, మార్చి 10 : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయ మూర్తి రజిని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని ఫోన్‌లో గేమ్స్ ఆడేసమయంలో వచ్చే లింక్‌లను క్లిక్ చేయొద్దన్నారు. బాల్య వివాహాలు, ఫోక్సో యాక్ట్, మహిళా చట్టాలు తదితర చట్టాలపై ఆమె విద్యార్థినులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుడు వరుణ్‌కుమార్‌చే విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్‌పై రిహార్సల్స్ చేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మునావర్ సుల్తానా, రిటైర్డ్ ఏఎంవో అహ్మద్, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఉన్నారు.

వ్యక్తిగత భద్రతకు ఎస్బీఐ పెద్దపీట

- ఎస్బీఐ రీజినల్ చీఫ్ మేనేజర్ అమర్‌బాబు

చెక్కును అందజేస్తున్న ఎస్బీఐ రీజినల్ చీఫ్ మేనేజర్

అయిజ, మార్చి 10: ఖాతాదారుల ఆర్థికాభివృద్ధితో పాటు వ్యక్తిగత భద్రతకు ఎస్బీఐ పెద్దపీట వేస్తుందని ఎస్బీఐ రీజినల్ చీఫ్ మేనేజర్ అమర్ బాబు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్బీఐ బ్యాంక్‌లో బాధిత కుటుంబ సభ్యులకు రూ. 20లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్బీఐలో ఖాతాదారుడిగా ఉన్న హరిజన కృష్ణ ప్రతి ఏటా రూ. వెయ్యి రూపాయల వ్యక్తిగత బీమా కోసం చెల్లించారని తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 13న అయిజ పట్టణంలో జరిగిన రోడ్డుప్రమాదంలో హరిజన కృష్ణ (47) మృతి చెందాడని పేర్కొన్నారు. ప్రతి ఏటా రెగ్యులర్‌గా వ్యక్తిగత బీమా ఎస్బీఐలో చెల్లించడంతో అన్నిరకాల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి ఆయన సతీమణి కమలను ఆమె ఖాతాలో రూ. 20 లక్షల బీమాను జమ చేస్తూ చెక్కును అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత బీమా ఆపద సమయంలో కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ వెంకటేశ్వర్లు, జనరల్ ఇన్స్‌రెన్స్ మేనేజర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు మోక్షిత్ ఎంపిక

గోపాల్‌పేట, మార్చి 10 : మణిపూర్ రాష్ట్రంలో ఏప్రిల్‌లో జరుగనున్న (అండర్-19) జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు మండల కేంద్రం హనుమాండ్ల గడ్డ కాలనీకి చెందిన కొంకలి మోక్షిత్‌కుమార్ ఎంపికైనట్లు కోచ్ ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పీడీ జిల్లెల సురేందర్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. మోక్షిత్ తెలంగాణ రాష్ట్రం జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇతడు వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో (ఒకేషనల్ కోర్సు) మొదటి సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మోక్షిత్‌ను గ్రామస్తులు అభినందించారు.

ఆర్డీఎస్‌లో పెరుగుతున్న నీటి మట్టం

- 6.5 అడుగుకుల చేరిన నీరు
- ప్రధానకాల్వకు 498 క్యూసెక్కులు విడుదల

అయిజ, జనవరి 10 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టలో నీటి మట్టం పెరుగుతున్నది. టీబీ డ్యాం నుంచి ఆర్డీఎస్, కేసీ కెనాల్ జాయింట్ ఇండెంట్ నీటిని ఈ నెల 5న కర్ణాటకలోని ఎల్ఎల్‌సీ ప్రధానకాల్వ గుండ్లకేరీ సమీపంలోని ఎస్కేప్‌ల నుంచి 4 వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. తుంగభద్ర నదిలో ఐదు రోజుల పాటు ప్రవహిస్తూ ఆదివారం ఆనకట్టకు చేరగా, సోమవారం ఆనకట్టలో నీటి మట్టం 6.5 అడుగులకు చేరుకున్నది. ఆర్డీఎస్, కేసీ కెనాల్ ఉమ్మడి ఇండెంట్‌లో భాగంగా చివరి నీటి వాటా 2.6 టీఎంసీల నీటిని ఈ నెల 13 వరకు ఇండెంట్‌ను విడుదల చేయనున్నారు. మంగళవారం ఉదయం వరకు ఆర్డీఎస్ ఆనకట్టపై ఓవర్ ఫ్లో అయ్యే అవకాశం ఉంటుందని ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆనకట్టకు వచ్చిన నీళ్లను వచ్చినట్లే ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 498 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం నాటికి తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఆర్డీఎస్ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

టీబీ డ్యాంలో..

కర్ణాటకలోని తుంగభద్ర డ్యాం నుంచి కర్ణాటక, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సాగు, తాగునీటి అవసరాలకు 10,076 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 105.788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన టీబీ డ్యాంలో ప్రస్తుతం 25.560 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. 1633 అడుగుల పూర్తిస్థాయి నీటి మట్టానికి గానూ ప్రస్తుతం 1602.94 అడుగులు ఉన్నట్లు టీబీ బోర్డు సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

వనపర్తి టౌన్, మార్చి 10 : వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలంటూ పోస్టర్ల(బ్రౌచర్లు)ను డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య సోమవారం కళాశాల ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీహెచ్‌డీ, సెట్, గేట్ వంటి ఉన్నత విద్యార్హతలు గల అధ్యాపకులు గల బోధన సిబ్బంది ఉన్నారని, లైబ్రరీ, డిజిటల్ క్లాస్ రూమ్స్, స్కాలర్‌షిప్ సౌకర్యం, పీజీ ఎంట్రన్స్‌కి ఉచిత కోచింగ్ వంటి అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని సూచించారు. కార్యక్రమంలో టీజీసీ జీపీపీయూ కో-ఆర్డినేటర్, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్, అకాడమీక్ కో-ఆర్డినేటర్ దామోదర్‌రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ సుష్మ, ప్రవంతి, గోవర్ధన్, మణిదీప పాల్గొన్నారు.

బల ప్రదర్శన పోటీలు

వడ్డేపల్లి, మార్చి 10: మండలంలోని జూలేకల్ శివారులో భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన బలప్రదర్శన పోటీలు నిర్వహించారు. 128 కేజీల గుండును ఎత్తిన సోమల గూడూరుకు చెందిన శివకు ప్రథమ బహుమతి రూ.5వేలు, 123కేజీలు ఎత్తిన గజకు ద్వితీయ బహుమతి రూ.3 వేలు, 110కేజీల గుండును ఎత్తిన శాంతప్పకు తృతీయ బహుమతి 2వేలను నిర్వాహకులు అందజేశారు.

సైబర్ మోసాలపై జాగ్రత్త

కొత్తకోట, మార్చి 10 : సైబర్ మోసాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తకోట ఎస్సై ఆనంద్ తెలిపారు. కొత్తకోట పట్టణానికి చెందిన ఉదయ్‌కుమార్ ఈనెల 5న టెలిగ్రామ్ యాప్ ద్వారా లింక్ పంపించి ఇన్వెస్టర్ గ్రూప్‌లో డబ్బులు పెట్టుబడి పెడితే రెట్టింపు అవుతాయని ఆశచూపి రూ.70వేల సైబర్ మోసగాళ్లు మాయం చేశారని తెలిపారు. సోమవారం తాను సైబర్ క్రైంతో మోసపోయానని గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై ఆనంద్ తెలిపారు.

30 శాతం నిధులు కేటాయించాలి

వనపర్తిటౌన్, మార్చి 10 : తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశ్, ఆది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీఏ శ్రీనివాసులుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎస్‌ఎఫ్‌ఐ నేతలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసే విధంగా అసెంబ్లీలో ఎమ్మెల్యే లేవనెత్తాలన్నారు. వనపర్తిలో ఉన్న వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించాలని, అదేవిధంగా రేవల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పెబ్బేరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలన్నారు. పలు సమస్యలను రాబోయే అసెంబ్లీలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రస్తావించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, ఆంజనేయులు, మోహన్, రాజవర్ధన్ ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన సభ్యులు

గట్టు, మార్చి 10 : హైదరాబాద్‌లోని టీజీఐఆర్‌డీలో జరిగే శిక్షణ శిబిరానికి మండల కేంద్రం నుంచి ఎస్ఏసీ(సోషల్ యాక్షన్ కమిటీ) సభ్యులు సోమవారం హైదరాబాద్ తరలివెళ్లారు. మొదటి విడతగా 50మంది తరలినట్లు ఇన్‌చార్జి ఏపీఎం జయకర్ తెలిపారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

ఓఎంఆర్ సీట్‌పై అవగాహన కల్పిస్తున్న ప్రతాపరెడ్డి

ధరూరు, మార్చి 10 : విద్యార్థులు ఎస్ఎస్‌సీ పరీక్షల్లో ఓఎంఆర్ సీట్ పేపర్‌ను చాలా జాగ్రత్తగా పరిశీలించి, మీ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని అల్వాల్‌పాడు గ్రామం, మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలను సందర్శించి, పదో తరగతి విద్యార్థులు రాస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో, విద్యార్థులు ఉన్నారు.

బ్యాంకింగ్ పాయింట్ ప్రారంభం

గట్టు, మార్చి 10 : పెంచికలపాడులో పోస్ట్ మేనేజ్‌మెంట్ బ్యాంకింగ్ పాయింట్‌ను బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బస్వరాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. యువత ఉపాధివైపు మొగ్గు చూపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు రంగప్ప, వీరేశ్, నర్సింహులు, రాఘవేంద్ర, శంకర్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మల్దకల్, మార్చి 10 : ప్రస్తుతం కరువు పరిస్థితులు గ్రామాల్లో వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండి పని చేయాలని ఎంపీడీవో ఆంజనేయరెడ్డి అన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎల్ఆర్‌ఎస్, ఉపాధిహామీ పతకం, మంచినీటి సమస్యపై సమీక్ష నిర్వహించి, గ్రామాల్లో చేపట్టే ప్రణాళికలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీవో రాజశేఖర్, నరసన్న పాల్గొన్నారు.